నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement
17 జూలై 2024
పేజీలు 8

## గ్లీస్ 12బి

మానవ మనుగడకు అనువైన మరో గ్రహం భూమికి 40 కాంతి సంవత్సరాల దూరంలో కనుగొన్నామని నాసా పరిశోధకులు మే 24న వెల్లడించారు. ఈ ఎక్సో ప్లానెట్‌కు 'గ్లీస్ 12బి'గా పేరు పెట్టారు. ఇది మానవ ఆవాసానికి అనువుగా ఉందని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, వనరుల విధ్వంసం, వాతావరణ కాలుష్యం వల్ల మానవ మనుగడకు అనువైన మరో గ్రహాన్ని అన్వేషించే ప్రయోగాలు ఎప్పటినుంచో జరుగుతున్నాయని, అవి ఫలించాయని పేర్కొన్నారు.

## 3వ పేజీ తరువాయి

- స్వతంత్ర భారత్‌లో మొట్టమొదటిసారి 1952, మే 13న లోక్‌సభ కొలువుదీరింది.

**వివిధ పార్టీలు సాధించిన లోక్‌సభ స్థానాలు**

| | సంవత్సరం | కాంగ్రెస్ | బీజేపీ | సీపీఐ | సీపీఐ (ఎం) |
|---|---|---|---|---|---|
| 1. | 1951 | 364 | 16 | | |
| 2. | 1957 | 371 | 27 | | |
| 3. | 1962 | 361 | 29 | | |
| 4. | 1967 | 283 | 23 | 19 | |
| 5. | 1971 | 352 | 23 | 25 | |
| 6. | 1977 | 154 | 7 | 22 | |
| 7. | 1980 | 353 | 14 | 39 | |
| 8. | 1984 | 414 | 2 | 6 | 23 |
| 9. | 1989 | 197 | 85 | 12 | 34 |
| 10. | 1991 | 244 | 120 | 14 | 36 |
| 11. | 1996 | 140 | 161 | 12 | 32 |
| 12. | 1998 | 141 | 182 | 9 | 32 |
| 13. | 1999 | 114 | 182 | 4 | 33 సీపీఐ ఎంఎల్(ఎల్) 1 |
| 14. | 2004 | 145 | 138 | 10 | 43 |
| 15. | 2009 | 206 | 116 | 4 | 15 |
| 16. | 2014 | 44 | 282 | 1 | 9 |
| 17. | 2019 | 52 | 303 | 1 | 3 |
| 18. | 2024 | 99 | 240 | 2 | 4 సీపీఐ ఎంఎల్(ఎల్) 2 |

### 18వ లోక్‌సభలో పార్టీల బలాబలాలు

- మొత్తం స్థానాలు 543
- ఎన్‌డీఏ 292

1. బీజేపీ 240
2. టీడీపీ 16
3. జేడీ (యూ) 12
4. శివసేన 7
5. ఎల్‌జేపీ (ఆర్‌వీ) 5
6. జనసేన 2
7. జేడీ (ఎస్) 2
8. ఆర్ఎల్‌డీ 2
9. ఎన్‌సీపీ 1
10. అప్నాదళ్ 1
11. ఏజేపీ 1
12. యూపీపీఎల్ 1
13. ఏజేఎస్‌యూపీ 1
14. హెచ్ఏఎం(ఎస్) 1

| ఇండియా కూటమి: | | 234 |
|---|---|---|
| 1. | కాంగ్రెస్ | 99 |
| 2. | ఎస్పీ | 37 |
| 3. | టీఎంసీ | 29 |
| 4. | డీఎంకే | 22 |
| 5. | శివసేన (యూబీటీ) | 9 |
| 6. | ఆర్‌జేడీ | 4 |
| 7. | సీపీఎం | 4 |
| 8. | ఆప్ | 3 |
| 9. | జేఎంఎం | 3 |
| 10. | ఐయూఎంఎల్ | 3 |
| 11. | సీపీఐ | 2 |
| 12. | సీపీఐ ఎంఎల్(ఎల్) | 2 |
| 13. | ఎన్‌సీ | 2 |
| 14. | వీసీకే | 2 |
| 15. | ఆర్ఎస్‌సీ | 1 |
| 16. | కేసీ | 1 |
| 17. | ఆర్ఎల్‌టీపీ | 1 |
| 18. | బీఏడీవీపీ | 1 |
| 19. | ఎండీఎంకే | 1 |
| ఇతరులు | | 17 |
| 1. | వైఎస్సార్‌సీపీ | 4 |
| 2. | ఎంఐఎం | 1 |
| 3. | అకాళీదళ్ | 1 |
| 4. | ఏఎస్‌పీకేఆర్ | 1 |
| 5. | వీవోటీపీపీ | 1 |
| 6. | జేడీపీఎం | 1 |
| 7. | ఎస్‌కేఎం | 1 |
| 8. | స్వతంత్రులు | 7 |

- 13వ లోక్‌సభలో సీపీఐ ఎంఎల్(ఎల్) 1 లోక్‌సభ స్థానంలో గెలిచింది.
- 18వ లోక్‌సభలో బీహార్ నుంచి సీపీఐ ఎంఎల్(ఎల్) 2 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది.
- బీజేపీ గతంలో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన భారతీయ జనసంఘ్ పేరుతో పోటీ చేసింది. 8వ లోక్‌సభ నుంచి భారతీయ జనతా పార్టీగా మారి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసింది.

**తెలంగాణ నుంచి ఎన్నికైనవారు**

1. ఆదిలాబాద్ (ఎస్టీ)- గోడం నగేష్ (బీజేపీ)
2. పెద్దపల్లి (ఎస్సీ)- జీ వంశీకృష్ణ (కాంగ్రెస్)
3. నిజామాబాద్- ధర్మపురి అరవింద్ (బీజేపీ)
4. కరీంనగర్- బీ సంజయ్ (బీజేపీ)
5. జహీరాబాద్- సురేష్ షెట్కార్ (కాంగ్రెస్)
6. మెదక్- రఘునందన్‌రావు (బీజేపీ)
7. మల్కాజిగిరి- ఈటల రాజేందర్ (బీజేపీ)
8. చేవెళ్ల- కొండా విశ్వేశ్వర రెడ్డి (బీజేపీ)
9. సికింద్రాబాద్- జీ కిషన్ రెడ్డి (బీజేపీ)
10. హైదరాబాద్- అసదుద్దీన్ ఓవైసీ (ఎంఐఎం)
11. మహబూబ్‌నగర్- డీకే అరుణ (బీజేపీ)
12. నాగర్‌కర్నూల్- మల్లు రవి (కాంగ్రెస్)
13. నల్లగొండ- కే రఘువీర్ రెడ్డి (కాంగ్రెస్)
14. భువనగిరి- సీహెచ్ కిరణ్‌కుమార్ రెడ్డి (కాంగ్రెస్)
15. వరంగల్ (ఎస్సీ)- కడియం కావ్య (కాంగ్రెస్)
16. మహబూబాబాద్- బలరాం నాయక్ (కాంగ్రెస్)
17. ఖమ్మం- ఆర్ రఘురాం రెడ్డి (కాంగ్రెస్)

**ప్రత్యేకతలు**

- అత్యధిక మెజారిటీతో గెలిచింది: నల్లగొండ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి శానంపూడి సైదిరెడ్డి (బీజేపీ)పై 5,59,905 ఓట్ల తేడాతో గెలిచారు.
- అత్యల్ప ఓట్ల తేడాతో గెలిచింది: బీజేపీ అభ్యర్థి డీకే అరుణ వంశీచందర్ రెడ్డి (కాంగ్రెస్)పై 4,500 ఓట్ల తేడాతో గెలిచారు.
- తెలంగాణ నుంచి నాగర్ కర్నూలు నుంచి ఎన్నికైన పెద్ద వయస్కుడు మల్లు రవి (73), అతి పిన్న వయస్కుడు పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ ఎన్నియ్యారు.

**తొలి లోక్‌సభ:** 489 లోక్‌సభ సీట్లకు 401 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి.

- తొలిసారి ఎన్నికలు 1951 అక్టోబర్ నుంచి 1953 ఫిబ్రవరి వరకు అంటే నాలుగు నెలలు జరిగాయి.
- మొత్తం ఓటర్లు 17.32 కోట్లు
- ఈ ఎన్నికల్లో కొన్ని సీట్లను బహుళ ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నుకున్నారు. అంటే కొన్ని సీట్ల నుంచి ఇద్దరు (జనరల్, రిజర్వుడు), బెంగాల్‌లో ఒక చోట ముగ్గురు (జనరల్, ఎస్సీ, ఎస్టీ) ఎంపికయ్యారు. 1962 నుంచి ఈ పద్ధతిని తొలిగించి ఒక సీటు ఒక ప్రతినిధి పద్ధతిని అనుసరిస్తున్నారు.
- 1952లో ఎన్నికల ఫలితాలు ఏప్రిల్ 2న వెలువడ్డాయి. కాంగ్రెస్‌కు 318 సీట్లు, ఆ తర్వాత అత్యధికంగా సీపీఐ నుంచి (16) స్వతంత్రులు 37 మంది గెలిచారు.
- అరుణాచల్‌ప్రదేశ్‌లో వరుసగా మూడో సారి బీజేపీ గెలిచింది.
- మొత్తం స్థానాలు- 60
- బీజేపీ- 46
- ఎన్‌పీపీ- 5
- ఎన్‌సీపీ- 3
- పీపీఏ- 2
- కాంగ్రెస్- 1
- స్వతంత్రులు- 3

## 5వ పేజీ తరువాయి

**వ్యాస రచనలో సాధారణంగా చేసే పొరపాట్లు**

1. **స్పష్టత లేకపోవడం:** అస్పష్టమైన వ్యాసాలు రాయడం అత్యంత సాధారణ పొరపాట్లలో ఒకటి. సరళమైన భాష, స్పష్టమైన ఆలోచనలు, సంక్షిప్తమైన వివరణలు ఉండాలి.
2. **కొటేషన్లు మితిమీరి వాడటం:** వ్యాసానికి గణనీయమైన విలువను జోడించడానికి మాత్రమే అవసరమైన కొటేషన్లను ఉపయోగించాలి.
3. **పేలవమైన నిర్మాణం:** చక్కటి నిర్మాణాత్మకమైన వ్యాసానికి పరిచయం, ఆయా వాదనలకు మద్దతు ఇచ్చే అనేక పేరాలు, మంచి ముగింపు అవసరం. వ్యాసానికి స్పష్టమైన, తార్కిక నిర్మాణం ఉండేలా చూసుకోవాలి.
4. **ఔచిత్యం లేకపోవడం:** అడిగిన ప్రశ్నకు, నేరుగా సంబంధం లేని వ్యాసాలు రాయడం తగదు. అడిగిన ప్రశ్నను అర్థం చేసుకుని, దానికి సంబంధించిన వ్యాసం రాయాలి.
5. **పేలవమైన సమయ నిర్వహణ:** నిర్ణీత కాలవ్యవధిలో తప్పులు లేకుండా రాయగల సామర్థ్యాన్ని ప్రదర్శించాలి. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రతి పేరాగ్రాఫ్, రివిజన్, ప్రూఫ్ రీడింగ్ కోసం తగినంత సమయం ఇవ్వాలి.
6. **ఉదాహరణలు లేకపోవడం:** తమ వాదనలకు బలం చేకూర్చే, వ్యాసాలకు మరింత లోతును అందించే.. నిజజీవితానికి చెందిన ఉదాహరణలు లేకపోవడం వల్ల వ్యాసం పేలవంగా ఉంటుంది.
7. **అక్షర దోషాలు, అందమైన చేతి రాత:** ఇది కేవలం ప్రాక్టీస్ మీదనే మెరుగు పరుచుకోవాలి. ఎంత సాధన చేస్తే అంత మెరుగ్గా రాయడానికి వీలుంటుంది.
8. **సమతుల్యత లోపించటం:** వాదనలు సమతుల్యంగా, తార్కికంగా ఉండాలి. ముఖ్యంగా వివాదాస్పద అంశాలపై వివాదాస్పద వ్యాఖ్యలు రాయడం లేదా వివాదాస్పద ఉదాహరణలు ఇవ్వడం చేయవద్దు.

**మరికొన్ని సూచనలు**

- మెరుగైన ఆలోచన కోసం మేధోమథనం: పరీక్ష దశలో అత్యంత శక్తిమంతమైన సాధనాల్లో ఒకటి. మేధోమథనం కొత్త ఆలోచనలను త్వరగా అభివృద్ధి చేయడానికి లేదా ఇచ్చిన అంశంపై పరిజ్ఞానానికి అనుగుణంగా ఉండే ఆలోచనలను జాబితాగా చేయడానికి దారితీస్తుంది.
- వ్యాసాన్ని ప్రారంభించే ముందు ఇది చాలా అవసరం. వివిధ కోణాలు, కీలక పదాలు, వ్యాసంలో చేర్చగల సరైన సమాచారాన్ని పొందడానికి ఇది సహాయపడుతుంది. దీనిలో.. కోట్స్, సంఘటనలు, ఉదాహరణలు, వాస్తవాలు, గణాంకాల గురించి కూడా ఆలోచించి నోట్ చేసుకోవాలి. మేధోమథనం చేసేటప్పుడు, ఫ్లోచార్ట్/ బ్లూప్రింట్/ మైండ్ మ్యాప్‌ను తయారు చేసుకోవాలి. ఇది ఆలోచనలను వ్యాస రూపంలో రాసేటప్పుడు మార్గదర్శిగా పనిచేస్తుంది.
- రఫ్ స్పేస్‌లో అంశానికి సంబంధించిన మైండ్ మ్యాప్‌ను తయారు చేసుకోవడం మంచి పద్ధతుల్లో ఒకటి. ఆలోచనలను ఆర్గనైజ్ చేయడానికి ఇది సహాయపడుతుంది. అలాగే దీన్ని ఎగ్జామినర్ చూసినప్పుడు మంచి ఇంప్రెషన్ ఇస్తుంది.
- టాపిక్ కు కట్టుబడి ఉండాలి: వ్యాసం ప్రధాన ఇతివృత్తానికి కట్టుబడి ఉండటం చాలా ముఖ్యం. వ్యాసం ప్రారంభం నుంచి చివరి వరకు ఇతివృత్తాన్ని ప్రతిబింబించేలా, ప్రవాహానికి ఆటంకం కలిగించకూడదు. సబ్జెక్టు నుంచి పక్కకు తప్పుకోవడం లేకుండా జాగ్రత్త పడాలి.

**ప్రజెంటేషన్:** సమాధానాలను సరళమైన భాషలో, స్పష్టమైన చేతిరాతతో ప్రజెంట్ చేయాలి. కనిపించే విధానాన్ని మెరుగుపరచడానికి మార్జిన్లు, శీర్షికలు, ఉప శీర్షికలను ఉపయోగించాలి. సమాధానాల నాణ్యతను పెంచే పట్టికలు, గణాంకాలను అవసరమైన చోట ఉల్లేఖించాలి. స్పష్టంగా చదవదగిన ఆసక్తికరమైన శైలిని కలిగి ఉండాలి.

**కాల పరిమితి:** మేధోమథనం చేయడానికి, ఫ్లోచార్ట్/ బ్లూప్రింట్/ మైండ్ మ్యాప్‌ను తయారు చేసుకోవడానికి పదిశాతం సమయం, వ్యాసం రాయడానికి ఎనభై శాతం సమయం, మిగిలిన పదిశాతం పునఃసమీక్షకు/ సవరించడానికి కేటాయించాలి.

**ఏ టాపిక్‌ను ఎంచుకోవాలి?**

- బాగా తెలిసిన, బలమైన అభిప్రాయం ఉన్న సబ్జెక్టును ఎంచుకోవాలి. వర్తమాన సంఘటనలకు సంబంధించిన, సామాజిక, రాజకీయ ప్రాముఖ్యత ఉన్న సబ్జెక్టును ఎంచుకోవడం మంచిది. వ్యాసంలో బాగా పరిశోధించబడిన, ఆలోచించిన వాదనలను ప్రదర్శించడానికి ఇది సహాయపడుతుంది. వివాదాస్పద అంశాలు, సున్నితమైన విషయాలకు (మత, తీవ్రవాద సంబంధ) సంబందించిన టాపిక్‌లను ఎంచుకోకపోవడమే మంచిది.
- వ్యాసాన్ని వివిధ విభాగాలుగా విభజించి ఉపశీర్షికలు ఇవ్వడం వల్ల ఎగ్జామినర్‌కు చివర్లో మన ఆలోచనా సరళిని వెతకాల్సిన అవసరం లేకుండానే వ్యాసం గురించి సమగ్ర అవగాహన లభిస్తుంది.

**వ్యాసరచన నైపుణ్యాలను ఎలా మెరుగుపరుచుకోవాలి?**

- క్రమం తప్పకుండా వ్యాసాలు రాయడం ప్రాక్టీస్ చేయాలి.
- అనుభవజ్ఞులైన రచయితల రచనా శైలి నుంచి నేర్చుకోవాలి.
- శక్తిమంతమైన వాక్యాలు, పేరాగ్రాఫ్‌లు, కొటేషన్‌లు దొరికినప్పుడల్లా వాటిని నోట్ చేసుకోవాలి. మంచి ప్రారంభం, ముగింపు లైన్ల భాండాగారాన్ని కలిగి ఉండాలి. రోజువారీ వార్తాపత్రిక పఠనంలో మంచి పంక్తులు లేదా ఉదాహరణలు కనిపిస్తే వాటిని నోట్ చేసుకుంటూ ఉండాలి. ముఖ్యంగా సంపాదకీయాలు.
- ప్రస్తుత సంఘటనలపై వార్తాపత్రికలు, వ్యాసాలను చదవటం ద్వారా పదజాలాన్ని మెరుగుపరుచుకోవచ్చు. వివిధ అంశాలపై అవగాహనను మెరుగుపరుకోవచ్చు.
- వ్యాస రచన కేవలం వాస్తవిక జ్ఞానానికి మాత్రమే పరీక్ష కాదు. సృజనాత్మకత ప్రదర్శనకు, నూతన ఆలోచనల ఆవిష్కరణకు, సమస్యా పరిష్కార సామర్థ్యానికి పరీక్ష. అందువల్ల పై సూచనలను అనుసరించి, సాధన చేసి, అద్భుతమైన వ్యాసాలను రాయాలి.

## Scholarships

**Name:** Muskaan Scholarship Program 2024

**Description:** A CSR initiative by Valvoline Cummins to offer financial assistance and mentorship support to children of commercial drivers (LMV/HMV), mechanics and individuals from the Economically Weaker Section (EWS) category, ensuring continuity in their education.




**Eligibility:** Students studying in Classes 9 to 12 from the southern, eastern, and north-eastern states (Assam, Manipur, Nagaland, Mizoram, Tripura, Arunachal Pradesh, Sikkim, Odisha, Bihar, Puducherry, Chhattisgarh, Kerala, Telangana, Andhra Pradesh, Jharkhand, Karnataka, Meghalaya, Tamil Nadu, and West Bengal) are eligible to apply. The scholarship is available to children of commercial drivers (LMV/HMV), mechanics and children from the Economically Weaker Section (EWS) category. Applicants must have scored 60% or above in their previous class to be eligible. The total family income from all sources should not exceed INR 8 lakh per annum.

**Prizes & Rewards:** Scholarship of up to INR 12,000 and mentorship support

**Last Date to Apply:** 03-09-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/MKSP1